GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్

తెలంగాణ బడ్జెట్ సమావేశాలకు గ్రీన్ సిగ్నల్

-23 నుంచి ప్రారంభం

మీడియా,జులై 18,హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని అసెంబ్లీ సెక్రటరీ అధికారికంగా వెలువరించారు. తెలంగాణలో బడ్జెట్ సమావేశాలకు డేట్ ఫిక్స్ చేశారు. ఈనెల 25న తెలంగాణ బడ్జెట్ ప్రవేశపట్టనున్నారు ఆర్థికమంత్రి భట్టివిక్రమార్క. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలుతో పాటూ పాలనపై కూడా ఫోకస్ పెట్టింది. అయితే ప్రతిపక్షాలు కూడా ఈసారి తమ స్వరాన్ని బలంగా వినిపించేందకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెపార్టీలోకి చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పట్టుబడుతోంది ఆ పార్టీ. దీనిపై సభలో తీవ్రంగా చర్చిస్తామంటున్నాయి ప్రతిపక్షాలు.అయితే జూలై 23 మంగళవారం ఉదయం 11 గంటల నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, 24న శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఈ సారి సభలో రైతు భరోసా పథకంపై చర్చతో పాటు, జాబ్ కాలెండర్, రైతు రుణమాఫీ విడుదల చేయటం వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడవ సెషన్స్ జరగనున్నట్లు కూడా ఈ అధికారిక నోటిఫికేషన్లో వెలువరించింది. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన అరోగ్య పరిస్థితుల దృష్ట్యా సమావేశాలకు హాజరుకాలేకపోయారు. ఈసారి అయినా సభాసమరానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనేది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

సంపుటి : 6 | సంచిక : 326 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : 19-07-2024 | పేజీలు : 3

రుణమాఫీ అమలు చేశాం

- రైతులను రారాజులు చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిధులు విడుదల.. రైతులతోమాటామంతి

టీ మీడియా,జులై 18,హైదరాబాద్ బ్యూరో : వ్యవసాయాన్ని పండుగలా మార్చి, రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చరిత్రాత్మక విజయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన రైతు రుణమాఫీ, తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ పథకం.. రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా, యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని సీఎం ఉద్ఘాటించారు.రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డగోలు మాటలు చెప్పే అలవాటు గాంధీ కుటుంబానికి లేదని, కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనం లాంటిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఏర్పాటు విషయంలోనైనా, ఆరు గ్యారంటీల అమలు విషయంలోనైనా, నేటి రైతు రుణమాఫీ విషయంలోనైనా ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రైతు రుణమాఫీ తొలివిడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రిగారు సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 577 రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వేలాదిమంది రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రూ.1లక్ష లోపు అప్పులున్న రైతులు ఈరోజుతో రుణ విముక్తులయ్యారని, జులై చివరిలోగా రూ.1.5లక్షల రుణాలున్నవారు, ఆ తర్వాత రూ.2లక్షల రుణాలున్నవారి ఖాతాల్లోనూ డబ్బులు వేసి ఆగస్టు నెల పూర్తి కాకముందే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని సీఎం చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 8 నెల్లోనే ప్రజలకు రూ.29వేల కోట్ల విలువైన సంక్షేమాన్ని అందించామని సీఎం తెలిపారు.అనంతరం పలువురు రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటిశ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు కె కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జూపల్లి కృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

రుణమాఫీ చేశాం

- ఇక సులభతరంగా రైతులకు రుణాలు ఇవ్వండి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

టీ మీడియా,జులై 18, హైదరాబాద్ : ప్రభుత్వం జమ చేస్తున్న సొమ్మును కేవలం రైతులు పంట రుణమాఫీ కోసమే ఉపయోగించాలని రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. పంట రుణాల మాఫీ నేపథ్యంలో గురువారం ప్రజా భవన్ లో ఇవాళ జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ స్కీమ్ అమలుపై బ్యాంకర్లకు పలు కీలక సూచనలు చేశారు.రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరారు. లోన్లు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దని సూచించారు. ఈ విషయంలో లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ఆగస్టు నెల దాటకముందే 31వేల కోట్లు రైతు రుణమాఫీ కింద విడుదల చేస్తామని వివరించారు.

ఇదో కొత్త చరిత్ర ..

భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అని అన్నారు భట్టి. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం అన్నారు. రుణమాఫీ పథకం అమలులో బ్యాంకర్ల సహకారం అవసరమన్నారు. రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులు ఇంబ్బంది పడకుండా బ్యాంకర్లు చూడాలని, చిన్నపొరపాటు కూడా జరగకుండా చూసుకోవాలని సూచించారు.

ఇది పండగ రోజు ..

పండగలా రుణమాఫీ జరగాలని భట్టి పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర జీఎస్ జీడీపీలో 16.5% వ్యవసాయ రంగం నుంచి వస్తుందంటూ .. రాష్ట్రంలో 45% పైబడి ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. రైతు రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకుల వద్ద అధికారులు ఉత్సవాలు జరపాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులకు వివరించాలన్నారు. రైతుల కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు, పథకాలు తీసుకురావాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు. సాంప్రదాయ పంటలతో పాటు కమర్షియల్ క్రాప్స్ ను ప్రోత్సహించబోతున్నామన్నారు. బ్యాంకుల్లో రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

దేశ చరిత్రలోనే ఇది తొలిసారి.

-ఆ ఘనత రేవంత్, భట్టిలదే

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారి ఒక ప్రభుత్వం రూ.2 లక్షల రుణ మొత్తాన్నీ మాఫీ చేయడం అందరూ చూస్తున్నారని బ్యాంకర్లను ఉద్దేశించి అన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. హైదరాబాద్ ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనకు తెలిసి మీ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సందర్భం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టిలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక దీక్షతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారంటూ ప్రశంసలు కురిపించారు.. తాము ఈ పథకం ప్రకటించి ఓకేసారి మాఫీ చేస్తామని చెప్పినప్పుడు చాలా మంది బ్యాంకర్లు కు కూడా నమ్మకం కుదరలేదన్నారు. దానికి కారణం కూడా లేక పోలేదు. గతంలో ఉన్న ప్రభుత్వం రెండు విడతలలో చేసిన మాఫీ ని మీరు ప్రత్యక్షంగా చూడటంతోనే నమ్మలేదన్నారు. అనేక మంది బ్యాంకర్స్ కూడా పలు సందర్భాల్లో గత రెండు పర్యాయాలు అమలు చేసిన తీరుతో రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం చేకూరలేదన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న రూ.2లక్షల రుణ మాఫీ వంటి బృహత్తర కార్యక్రమంలో రైతులతో పాటు బ్యాంకర్లు కూడా భాగస్వామ్యులే అన్నారు. తమ ప్రభుత్వం ఈ రుణ మాఫీ పథకాన్ని ఆగస్ట్ కల్లా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందన్నారు.అన్న మాట ప్రకారం మొదటి విడతలో కుటుంబానికి లక్ష వరకు ఉన్న పంట రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్లు అందరికీ తమ ప్రభుత్వం తరపున ఒకటే విజ్ఞప్తి అన్నారు. రైతు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నట్లయితే వారికి నగదు రూపంలో ఖాతాలకు జమచేయబడిన మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఒకవేళ రైతు పంట రుణాన్ని బాకీ పడ్డట్లైతే వారికి ప్రభుత్వాలు విడుదల చేసిన మొత్తాన్ని రుణం క్రింద జమ చేసుకొని, కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం నుండి పంటరుణమాఫీకి చెల్లించే మొత్తం రైతులకు తప్పకుండా చేరే బాధ్యత ప్రతి ఒక్క బ్యాంకు తీసుకోవాలన్నారు. ఆ విధంగా తమ తమ శాఖలన్నింటికి అదేశాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు.

ఆస్ట్రేలియాలో తెలుగు యువకుల దుర్మరణం

టీ మీడియా,జులై 18,ఢిల్లీ : అందమైన అనుభూతిని పంచే అరుదైన జలపాత ప్రదేశాలు ఆస్ట్రేలియాలో పర్యాటక జనాన్ని కనువిందు చేస్తుంటాయి. ఈ అందమైన ప్రదేశాలను తనివి తీర తిలకించటమే గానీ మునగాలనే ప్రయత్నం చేయకూడదు. కొండల పైనుంచి జాలువారే జలపాతాలు ఆస్వాదిస్తుంటే ఒక తీయటి మధురానుభూతి కలుగుతుంది. ఎంతసేపు గడిపిన ఆ జలపాతాల అందం విడదీయరాని బంధంగా ఉంటుంది. ఆస్ట్రేలియా దేశంలో క్వీన్స్ ల్యాండ్ ప్రాంతంలో జరిగిన ఘోర విషాద సంఘటన ఇద్దరు తెలుగు యువకుల్ని బలిగొంది. అందమైన జలపాతాల్ని ఆస్వాదిస్తూనే ముగ్గురు యువకులు జలపాతం లో దిగారు. ఒకరిని రక్షించబోయి ఒకరు ఇద్దరు మృత్యువాత పడ్డారు. వీళ్ళతో పాటు ఉన్న వారి కోసం చేతులు పైకెత్తి కేకలు వేస్తూనే ఆ ఇరువురు యువకులు జలపాతాల్లో కనుమరుగైపోయారు. ప్రాణాలతో బయటపడిన తోటి స్నేహితుడు చెప్పిన వివరాలను టెన్ మార్స్ లోని నిక్ ఆటమ్ వెల్లడించారు. కైన్స్ పోలీసులు రెండు మృతదేహాలను ఈరోజు గుర్తించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ప్రాంతంలోని మిల్లా మిల్లా జలపాతం అత్యంత అద్భుతంగా ఉంటుంది. మళ్ళా మళ్ళా చూడాలనే కనువిందు చేసే రమణీయ ప్రదేశంగా ఈ ప్రాంతాన్ని పేర్కొంటారు. ఆ ప్రాంతంలో ఉన్న జలపాతాల్లో మునగటం అంత శ్రేయస్కరం కాదు. అందుకే సరదాగా మునగాలనుకునే వారికి వాటి పక్కనే ప్రత్యేక సదుపాయాలు ఉంటాయి. అవి కూడా పరిమిత స్థాయిలోనే మునిగే విధంగా సరిహద్దులు ఉంటాయి. కచ్చితంగా ఈత వచ్చిన వాళ్లకు మాత్రమే అక్కడ అవకాశాలు ఉంటాయి. వాటర్ ఫాల్స్ ను ఎంజాయ్ చేసేవారు అతి కొద్ది మంది మాత్రమే ఆ ప్రాంతాల్లో మునగటానికి ఇష్టపడతారు. వాటర్ సేఫ్టీ మేనేజ్మెంట్ మాత్రం ఇక్కడ పూర్తిస్థాయిలో అమలు చేస్తారు.

స్నేహితుడు కొన ఊపిరితో బయటపడ్డాడు. అక్కడ జరిగిన విషాద సంఘటన నుండి బయటపడి దిగ్భ్రాంతి గురైన తోటి స్నేహితుడు కోలుకునే సరికి రెండు గంటలు పట్టింది. ప్రమాదవశాత్తు జరిగిందా, లేక ఈత సరదా కోసం దిగిన సమయంలో ఈ ప్రమాదం జరిగిందా అనే విషయాలు స్పష్టం కాలేదు. ఇద్దరూ తెలుగు యువకులు మృత్యువాత పడిన సంఘటన నాలుగు గంటల తర్వాత పోలీసులకు సమాచారం అందింది. మృత్యువాత పడిన ఇద్దరు యువకులు ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు వాళ్లు గా ఆస్ట్రేలియా ఎంబసీ గుర్తించింది.

ఆస్ట్రేలియాలోని క్విన్స్ ల్యాండ్ వద్ద ఉన్న జలపాతాలను తిలకించేందుకు సెలవు దినాల్లో పర్యాటక జనం పెద్ద ఎత్తున విచ్చేస్తుంటారు. అయితే యువకులు మృత్యువాత పడిన సమయంలో ఆ ప్రాంతంలో పర్యాటకులు ఎవరూ లేరు. రక్షించే ఈత నేర్చుకోవడానికి అనేక శిక్షణ కేంద్రాలు కూడా ఉన్నాయి. ఈత రాని వాళ్లకు అక్కడ ప్రవేశం కల్పించరు. ఆస్ట్రేలియాలోని అనేక ప్రాంతాల్లో జలపాతాలు అతి తక్కువ లోతు ఉండటం విశేషం. అయితే పైనుండి వచ్చే నీళ్ల ఉధృతికి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండటంతో జలపాతాల్లో దాదాపుగా పర్యాటకులు మునగటానికి అవకాశం ఇవ్వరు. మృత్యువాత పడిన ఇరువురు తెలుగు యువకులకు ఈత రాకపోవటం, ఇదే సందర్భంలో సమీపంలో వారిని కాపాడేవారు లేకపోవటం వల్ల లిప్త పాటులో జలపాతాల్లో కెరటాల్లో కొట్టుకుపోయారు.గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎక్కడా ఎటువంటి ప్రమాదం జరగలేదని అక్కడి అధికారులు నిర్ధారించారు. కందుకూరుకు చెందిన ముప్పరాజు చైతన్య గుంటూరులో బీటెక్ పూర్తి చేసి ఎమ్మెస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లారు. చదువు పూర్తయిన తర్వాత వృత్తి రీత్యా అక్కడే స్థిరపడ్డారు. గుంటూరు కు చెందిన యువతని వివాహమాడిన చైతన్య ఆస్ట్రేలియాలోనే స్థిరపడ్డారు.

చైతన్యతో పాటు బాపట్ల ప్రాంతానికి చెందిన బొబ్బ సూర్యతేజ, మరో స్నేహితుడు ముగ్గురు కలిసి ఉత్తర క్వీన్ ల్యాండ్ లోని మిల్లా మిల్లా జలపాతం వద్దకు విహారయాత్రకు వెళ్లారు. బాపట్ల జిల్లాకు చెందిన సూర్యతేజ జలపాతంలో దిగారు. ఆయన్ను కాపాడే యత్నంలో చైతన్య చేసిన ప్రయత్నంలో ఇద్దరూ మునిగి.. నీళ్లలో కొట్టుకుపోయారు. పోలీసులు హెలికాప్టర్ గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. బాపట్ల జిల్లాకు చెందిన సూర్య తేజ ఏ ప్రాంతానికి చెందినవారో నిర్ధారణ కాలేదు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఇరువురు తెలుగు యువకులు మృత్యువాత పడిన విషాద సంఘటన కలచి వేస్తుంది.

రూ.లక్ష రుణమాఫీలో అందోల్ దే అగ్రభాగం

-రెండు, మూడు స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి

టీ మీడియా,జులై 18,హైదరాబాద్: రూ.లక్ష రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో రూ.లక్ష వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని (9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. రుణమాఫీ జరిగిన 110 నియోజకవర్గాల్లో అత్యధికంగా అందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106.74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103.02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

ఘోర రైలు ప్రమాదం.

-పట్టాలు తప్పి బోల్తాపడ్డ బోగీలు.. పలువురు మృతి

మీడియా,జులై 18,గోండా: చండీగఢ్ నుంచి అసోం లోని డిబ్రూగఢ్‌కు రైలు వెళ్తుండగా పట్టాలు తప్పింది. సంఘటనా స్థలానికి 15 అంబులెన్స్‌లు చేరుకున్నాయి. గాయపడ్డ వాళ్లను ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం కారణంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 13 రైళ్లను దారి మళ్లించారు అధికారులు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.ఉత్తరప్రదేశ్ లోని గోండా దగ్గర ఘోర రైలు ప్రమాదం జరిగింది. చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 12 బోగీలు బోల్తా పడ్డాయి. 4 ఏసీ కోచ్‌లు కూడా బోల్తా పడ్డాయి . ఈ ప్రమాదంలో నలుగురు చనిపోగా పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. సంఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. రైల్వే శాఖ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని యూపీ సీఎం యోగి రైల్వే అధికారులను ఆదేశించారు. చండీగఢ్ నుంచి అసోం లోని డిబ్రూగఢ్‌కు రైలు వెళ్తుండగా పట్టాలు తప్పింది. సంఘటనా స్థలానికి 15 అంబులెన్స్‌లు చేరుకున్నాయి. గాయపడ్డ వాళ్లను ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం కారణంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 13 రైళ్లను దారి మళ్లించారు అధికారులు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

పంట పొలాల్లో అంబరాన్నంటుతున్న సంబరాలు

-సీఎంకు వినూత్న రీతిలో కృతజ్ఞతలు

టీ మీడియా,జులై 18,హైదరాబాద్:రుణ మాఫీతో తెలంగాణ రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని.. కాంగ్రెస్ సర్కార్ చేసి చూపించిందని అనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల రుణ మాఫీ సంబరాలు అంబరాన్నంటాయి. మొదటి విడత ప్రకటించిన జాబితాలో వారి రుణాలు మాఫీ అవుతుండడంతో రైతులు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు. పంట పొలాల్లోనే కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు జరుపుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణ మాఫీ మొదటి లిస్టు ప్రకటించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రైతులు ఆనందంతో ఉప్పొంగి పోయారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వినూత్న రీతిలో సంబరాలు జరుపుకుంటున్నారు . జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ వినూత్న రీతిలో సంబరాలు జరుపుకున్నారు. లక్ష రూపాయల తీసుకున్న రైతుల రుణాలు మాఫీ అవుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తూ వారి వ్యవసాయ క్షేత్రంలోని నారుమడుల్లో సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు

పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.. అనంతరం రైతులంతా కలిసి అదే పొలంలో నాగలి గొర్రు కర్రకు కాంగ్రెస్ జెండాను కట్టి ఎగరవేశారు. పంట పొలాల్లో చుట్టుపక్కల రైతులంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.రుణమాఫీ అవుతున్న ఆనందంతో కేరింతలు కొడుతూ పశువులకు తిలకం దిద్ది ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయన్నారు ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం%శా% రైతులకు ఇవాళ లక్ష రుణమాఫీ చేస్తోందన్నారు. అటు దేవరుప్పుల మండలంలో పంట పొలాల్లోనే కేక్ కట్ చేసారు రైతులు. గ్రామ గ్రామాన ఇదే రీతిలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలోనూ వేడుకలు గ్రాండ్‌గా జరగున్నారు. అటు మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కొరవిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. రుణ మాఫీ హామీ ఇచ్చి తమకు ఆర్థికంగా అండగా నిలిచినందుకు ధన్యవాదాలు చెప్పారు.మరోవైపు ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. రుణమాఫీ అమలుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రధానంగా చర్చించారు. ఈ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశానికి భట్టి, తుమ్మలతోపాటు అధికారులు హాజరయ్యారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూసేలా కార్యాచరణపై ఫోకస్ పెట్టారు. ప్రభుత్వం ఇచ్చే రుణ మాఫీ డబ్బులు, మరే ఇతర రైతుల అప్పులకు మళ్లించరాదని బ్యాంకర్లకు సూచించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

-గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి..
-మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని..

టీ మీడియా, జూలై 18, మహానంది:
గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, గ్రామాల్లో దోమల నివారణకు, ఫాగింగ్ నిర్వహణ, బ్లీచింగ్ చల్లించడం, డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోగాల నియంత్రణకు, అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.చిరుత సంచారంపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అధికారులు కౌలు రైతులకు కార్డులు అందించి, ప్రభుత్వం నుంచి లభించే పథకాలు వర్తించేలా చూడాలన్నారు. పొదుపు గ్రూపులోని సభ్యుల డబ్బులను వాడుకున్న వీవోఏలపై కేసులు పెట్టి, రాబట్టాలన్నారు.ఈ సర్వసభ్య సమావేశంలో తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామచంద్రుడు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ, బండి సరస్వతి, ఎస్సై నాగేంద్రప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎ సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ ఆదేశానుసారం వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం ఆధ్వర్యంలో గోపాల్పేట మండలం ఎదుల గ్రామంలో రైతు వేదిక నందు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించినారు ఇట్టి సదస్సులో సైబర్ క్రైమ్ అవేర్నెస్ గురించి సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీ రత్నం డిఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు పిక్చర్, బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో పంపిస్తున్నారు. దీన్ని మనము ఓకే చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే ఫోన్ పే డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ఎపిక్ ఫైల్స్ ద్వారా డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఎపిక్ ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in వెబ్ సైటు లో రిపోర్ట్ చెయ్యండి. ఇట్టి కార్యక్రమంలో గోపాల్ పేట్ ఎస్ఐ హరిప్రసాద్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

ఏసిపి రమేష్

టీ మీడియా జులై 18 గోదావరిఖని ప్రతినిధి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ అవేర్నెస్ డే కార్యక్రమం లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రైవేట్ కళాశాల లో గంజాయి మాదకద్రవ్యాల వాడకం వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గంజాయి తదితర మాదగ ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఏసిపి అన్నారు. విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు, సిగరెట్ గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని వాటికి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన, పీల్చిన తమ దృష్టికి తీసుకురావాలని గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరూ తమ వంతు గా కృషి చేయాలని కోరారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

ఎగుడిపల్లి రిజర్వాయర్ సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి ఎకరా సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. మరో రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్ ను సందర్శించి పరిశీలించారు.ఇప్పటికే ఆల్మట్టి, నారాయణపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీటి తాకిడి భారీగా పెరిగిందని నేడో రేపో జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు అధైర్య పడొద్దని అవసరమైతే సొంత నిధులతో కెనాలకు మరమ్మత్తు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు మాజీ ఎంపీపీ సత్యశీలా రెడ్డి నాయకులు జయపాల్ రెడ్డి, అచ్యుత రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ వచ్చే వారిపై సత్ప్రవర్తన తో మెలగాలి

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

టీ మీడియా,జులై 18,పెద్దపల్లి బ్యూరో :
కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,ఐపిఎస్ ఐజి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు,రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయని అలాగే మండల పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు ఉన్నారు.

అమ్మ అమ్మ ఆదర్శ పాఠశాల

-ప్రారంభించిన మంత్రిజూపల్లి కృష్ణారావు

టీ మీడియా,జులై 18, చిన్నంబావి:
చిన్నంబావి మండలం వెల్టూర్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో పధ్నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల వ్యయం తో నూతనంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తో మాట్లాడారు విద్యా బోధన ఎలా ఉంది మధ్యాహ్న భోజనం బాగుంటుందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులుఉపయోగించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో ఆహ్లాదకరమైన వాతావరణం లో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశం తో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు.మండలం లో అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మంత్రి చెప్పారు. వెలటూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో వసతుల కల్పనకు రూ. 25 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారి పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ప్రైవేటు బడి మోజును తగ్గించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జూపల్లి కృష్ణారావు,తో పాటు వివిధ శాఖల అధికారులు ,మండల యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మండల నాయకులు మందడి చిదంబర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,బిచూపల్లి యాదవ్,కృష్ణ ప్రసాద్ యాదవ్,ఈదన్న యాదవ్,యువ నాయకులు తేజ రెడ్డి,రాజ్ కుమార్,గంగరి శ్రీను,జగదీష్,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

కార్మికుల రక్షణ చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం

టీ మీడియా,జులై 18,గోదావరిఖని ప్రతినిధి: సింగరేణి కార్మికుల రక్షణలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఆర్ జి టు లో జరిగిన ప్రమాదంలో వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ మృతికి కారకులైన వారిపై చర్యలు వెంటనే తీసుకోవాలని, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. సింగరేణి మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింగరేణికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణలో లేదని కార్మికుల పని స్థలాల్లో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సరైన రక్షణ చేపట్టాలని, యజమాన్యానికి సూచించారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.

సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ.

పబ్బతి రమేష్.

టీ మీడియా,జులై 18, చిన్నంబావి: చిన్నంబావి మండలం వెల్టూర్ గ్రామం లో ఎస్ఐ పబ్బతి రమేష్,ఆధ్వర్యం లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కు కాల్ చేయండి. ఈ కాల్ సెంటర్ 24/7 అందుబాటు లో ఉంటుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సైబర్ నేరాలు జరుగుతున్నాయి. అలాంటి సంఘటనలు ఏమైనా ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ కాల్ సెంటర్ తో పాటు డయల్ 100 కు కాల్ చేసినా ఆ కాల్ నేరుగా సైబర్ క్రైమ్ కాల్ సెంటర్‌కు వచ్చే విధంగా టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.సైబర్ నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారు.అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచిస్తున్నారు.గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ లో మాట్లాడి ఏదైనా స్కీమ్ గురించి చెబితే వివరాలు తెలుసుకోవడం మంచిది అని అన్నారు.కనీసం తెలిసిన వ్యక్తుల తోనైనా చర్చించాలని సూచిస్తున్నారు. లేని పక్షంలో గూగుల్ లో సెర్చ్ చేసి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ తో పాటు పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

వరుసగా మూడవ ఎన్‌కౌంటర్

-ఇద్దరు జవాన్లకు గాయాలు

టీ మీడియా,జులై 18,జమ్ము : జమ్ముకాశ్మీర్‌లో గురువారం ఉదయం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. దోడా జిల్లాలోని అటవీ గ్రామంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని అన్నారు. జడ్డాన్ బాటా గ్రామంలోని కస్టిఫర్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో సెర్చ్ ఆపరేషన్ నిమిత్తం ఏర్పాటు చేసిన తాత్కాలిక సెక్యూరిటీ శిబిరంపై గురువారం తెల్లవారుజామున 2.00 గంటల సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు.దోడాజిల్లాలో గత మూడు రోజుల్లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్ మూడవది. దోడాలోని డెస్సా ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో నలుగురు జవాన్లు మరణించిన సంగతి తెలిసిందే. మంగళవారం గ్రామ రక్షణ బృందానికి చెందిన సభ్యులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.జమ్ము ప్రావిన్స్‌లో గత రెండు నెలల్లో ఉగ్రవాదుల కారణంగా 24 మంది మరణించారు. వీరిలో 10 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు.

సినీనటుడు ఆర్.నారాయణ మూర్తిని పరామర్శించిన

ఎమాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : నిమ్స్ ఆసుపత్రిలో గత మూడు రోజుల నుండి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న సినీనటుడు ఆర్.నారాయణ మూర్తిని నిరంజన్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల సేవాదృక్పతం కలిగి పేదప్రజల హక్కుల కోసం ప్రజలను చైతన్యపరిచే ఎన్నో చిత్రాలు నిర్మించి సమాజానికి సందేశం ఇచ్చిన నారాయణ మూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.నారాయణ మూర్తి మాట్లాడుతూ నిరంజన్ రెడ్డితో నాకు ఆత్మీయానుబంధం ఉందని అన్నారు.స్వయంగా రైతు అయిన నిరంజన్ రెడ్డి గారు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు రూపొందించారని అన్నారు.రైతులను దోచుకొనే నల్లచట్టాలను నిరసించి రైతుల ప్రయోజనాలు కాపాడరాని అన్నారు.నాపై ప్రేమతో వచ్చి పరామర్శించిన నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.తాను ఆరోగ్యంగా ఉన్నానని పూర్తిగా కోలుకున్నానని దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

నీటి కోసం వెళ్లిన దుప్పికి గాయాలు

టీ మీడియా, జూలై 18, మహానంది:
మహానంది ఫారం సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలో గల తెలుగుగంగ ప్రధాన కాలువలో నీటి కోసం వెళ్లిన చుక్కల దుప్పి పిల్ల ప్రమాదవశాత్తు నీటిలో పడి గురువారం గాయాలయ్యాయి. కాలువలో నుంచి పైకి రావడం కోసం పలుమార్లు ఎగురుతూ, కాలి గిట్టలు రక్తమొడుతూ అక్కడే ఉండిపోయింది. ఈ పరిస్థితిలో ఉన్న దుప్పి పిల్లను అటవీ శాఖ సిబ్బంది విజయ్ గుర్తించి, వెంటనే డిఆర్ఓ హైమావతికి సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని గాయాలైన దుప్పి పిల్లను, తిమ్మాపురం పశు వైద్యశాలకి తరలించి, డాక్టర్ కరుణాకర్, వైద్య సిబ్బందితో వైద్యం అందించారు. దుప్పి పిల్ల కోలుకునేంతవరకు, మహానందిలో అటవీ పర్యావరణ విద్యా కేంద్రంలో ఉంచామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

కార్యకర్తకి నివాళులు అర్పించిన మంత్రి

టీ మీడియా,జూలై 18, చిన్నంబావి:
చిన్నంబావి మండలం కోప్పునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి నాగస్వామి, గుండెపోటు తో మరణించారు.విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగస్వామి, మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యుల మనోధైర్యం చెప్పికత్తి నాగస్వామి కుటుంబానికి అండగా ఉంటానని వారికి ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.దహన సంస్కరాల కోసం పదివేల రూపాయలు కుటుంబ సభ్యుల కు అందజేశారు.జూపల్లి తో పాటు పెబ్బేటి రామచంద్రారెడ్డి, కొత్త కళ్యాణ్ రావు,జంగ బిచుపల్లి యాదవ్, వడ్డెమాన్ బిచ్చన్న, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు.

ఉచిత మోక్ టెస్ట్ ఆన్లైన్ దరఖాస్తులు

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : తెలంగాణా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ అద్వర్యంలో గ్రూప్-11, పోటీ పరీక్షలకు ప్రిపైర్ అవుతున్న మైనారిటీ విద్యార్థులకు మైనారిటీస్ వర్గానికి చెందినా (ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, జైనులు మరియు పారశీకులు) ఉచిత మోక్ టెస్ట్ ఆన్లైన్ కొరకు ఆసక్తి గల మైనారిటీస్ విద్యార్థులు క్యూఆర్ స్కానర్ ద్వారా దరఖాస్తుచేయవలెను దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది. జులై 30 అని జిల్లా మైనారిటిస్ సంక్షేమ శాఖ అధికారి యస్. పద్మావతి ఒక ప్రకటనలో తెలిపినారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖా అధికారి కార్యాలయము వనపర్తిలో సంప్రదించగలరని కోరనైనది. ఫోన్ నెంబర్, 7207854914.

రైతు వేదికలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : గోపాల్పేట మండలం ఏదుల గ్రామం దగ్గర ఉన్న రైతు వేదికలో రైతులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న దృశ్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.అనంతరం గోపాల్పేట మండలం ఏదుల గ్రామం దగ్గర పాలమూరు రంగారెడ్డి కాల్వ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్,గోవర్ధన్ రెడ్డి, దాసరాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హోమ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

-చింతకుంట విజయరమణ రావు

టీ మీడియా,జులై 18,పెద్దపల్లి బ్యూరో :
గురువారం రోజున కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ.సీతారామచంద్ర స్వామి ఆలయంలో రైతన్నల రుణ భారాన్ని తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఆయుష్య హోమం చేయగా ఆ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పె

స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలి

- వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి
- యంపి కేశినేని శివకి రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి వినతి పత్రం

టీ మీడియా,జులై 18,విజయవాడ: జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం 2020-21 రైతు ఉద్యమం సందర్భంగా వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో గురువారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ వ్యవసాయ శాఖామంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతృత్వంలో పలు రైతు సంఘాల రాష్ట్రస్థాయి నేతలు పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, యంపి కేశినేని శివనాథ్ కి రైతుల డిమాండ్ల్ లను వివరించారు. 2020-21 రైతుల ఉద్యమం సందర్భంగా కేంద్రం నూతనంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల మీద 50శాతం అదనంగా కలిపి రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని కోరారు. విద్యుత్ ప్రైవేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైనటువంటి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్ శక్తి, పెట్రోల్ ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలపై జిఎస్టి రద్దు చేయాలని కోరారు. రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013 అమలు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని, రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకసారి రుణ విముక్తి కలిగించాలని వివరించారు. ఢిల్లీ రైతు ఉద్యమ పోరాటంలో చనిపోయిన 736 మంది రైతులకు జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, రైతు ఉద్యమ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులన్నీ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లను నేటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవటం బాధాకరమని అన్నారు. దీనిపై విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ స్పందిస్తూ రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన ప్రధాన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు సింహాద్రి ఝాన్సీ, ఎం.యలమందారావు, మరీదు ప్రసాద్బాబు,పి.వి.ఆంజనేయులు, చల్లపల్లి విజయ, దడాల సుబ్బారావు, కోగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు అవగాహన సదస్సు

టీ మీడియా, జూలై,18, మహానంది: మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో కౌలు రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము కౌలు రైతుల శ్రేయస్సు కొరకు , వాస్తవ సాగుదారుకు వ్యవసాయ శాఖ ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరాలనే ఉద్దేశంతో పంట సాగు దారు హక్కు పత్రములను ఇస్తున్నదని తెలియజేశారు. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు సి సి ఆర్ సి పత్రాలను తీసుకోవాలని తెలియజేశారు. కౌలు రైతు బ్యాంకు నుండి రుణము పొందుటకు, పంట నష్టపరిహారము పొందుటకు, పంటల బీమా కొరకు మరియు కనీస మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వం వారు చేసే పంట కొనుగోళ్లకు ఈ పత్రం ఉపయోగపడుతుందని తెలియజేశారు. తర్వాత సిసి ఆర్ సి పత్రాలను కౌలు రైతులకు అందజేశారు. తహసిల్దార్ రామచంద్రుడు మాట్లాడుతూ ఈ పంట సాగుదారు హక్కు పత్రము కాలపరిమితి 11 నెలలు ఉంటుందని, దరఖాస్తు చేసుకొనుటకు మీ గ్రామ రెవెన్యూ అధికారిని వెంటనే కలవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కౌలు రైతులు వారి ఆధార్ కార్డు మరియు భూ యజమాని ఆధార్ కార్డు, భూ యజమాని పాస్ బుక్కు జిరాక్స్ తో రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారిని కలవాలని తెలియజేయడం జరిగినది. భూ యజమాని సాగుదారు హక్కు పత్రం పైన సంతకం పెట్టడం వలన అతని భూహక్కులకు ఎటువంటి భంగం కలగదు అని తెలియజేయడం జరిగినది. కౌలు తీసుకున్న రైతుకు పంటపైన మాత్రమే హక్కు ఉంటుందని భూమిపైన ఎటువంటి హక్కు ఉండదని తెలియజేయడం జరిగినది. కౌలు కార్డు ఆధారంగా, కౌలు రైతు పేరు మీదనే పంట నమోదు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేంద్ర, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వీహెచ్ఎ రాజేశ్వరి, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఆగని వర్షం... ఆగిన జనజీవనం

టీ మీడియా,జులై 18,తూర్పు గోదావరి : గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తూర్పు గోదావరి జిల్లాలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, డ్రైన్లు పూర్తిగా జలమయమయ్యాయి. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో రోడ్లపై నుండి భారీ వరద నీరు ప్రవహిస్తున్నాయి. ఇళ్ళ ముందు వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో ప్రజల జీవనం స్తంభించిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. నల్లజర్ల మండలం ఆవుపాడు వద్ద పోలవరం కుడి కాలువ గట్టు ధ్వంసమైంది.

విద్యార్థుల ఇక్కట్లు

నల్లజర్లలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యార్థులు అనేక ఇక్కట్లు పడ్డారు. తల్లిదండ్రులు వారిని, బడికి పంపేందుకు నానా అవస్థలు పడ్డారు. ఓకే మోటారు సైకిల్ పై ముగ్గురు పిల్లలు ఎక్కించుకుని మూడు గొడుగులతో తడుస్తూ ఓ తండ్రి ప్రయాణం చేస్తున్న దృశ్యం పలువురిని ఆశ్చర్యపరిచింది. గురువారం ఉదయం అనంతపల్లి హైస్కూల్ కు ఆ విద్యార్థులను తండ్రి ఎలాగైతే గమ్యానికి చేర్చాడు. వర్షాకాలం ప్రమాదపు అంచుల్లో విద్యార్థుల ప్రయాణాలు చేస్తున్నారు. అధికారులు ఇటువంటి సమయంలో సెలవు ప్రకటిస్తే బాగుంటుందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సుప్రీంకోర్టులో నూతన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

టీ మీడియా,జులై 18,న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు జడ్జీలుగా జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్‌లు బాధ్య తలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ గురువారం వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కొత్త నియామకాలతో మూడు నెలల తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూ ర్తుల సంఖ్య 34కి చేరింది. ఏప్రిల్ 11న జస్టిస్ అనిరుద్ధ బోస్ వేసవి సెలవులకు కొద్ది రోజుల ముందు జస్టిస్ ఎ.ఎస్.బోపన్నలు పదవీ విరమణ చేయడంతో రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. ఐదుగురు సభ్యులో కూడిన సుప్రీంకోర్టు కొలీజియం జులై 11న జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్. మహదే వాన్‌ల పేర్లను ప్రతిపాదించ గా.. వారం రోజులలోపే కేంద్ర ప్రభుత్వం నియామ కాలకు అనుమతినిచ్చింది. సుప్రీంకోర్టులో తొలిసారి ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌కు ప్రాతినిధ్యం దక్కిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రానికి చెందిన జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ మొదటిసారి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు..

వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య బాహబాహి

- వాహనాలు ధ్వంసం,గన్ మెన్ కాల్పులు
- మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి వచ్చిన ఎంపీ మిథున్ రెడ్డి
- భారీగా మోహరించిన పోలీసు బలగాలు

టీ మీడియా,జులై 18,పుంగనూరు : చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పుంగనూరులో ధ్వంసమైన షటిల్ కోర్ట్ ఇండోర్ స్టేడియంను పరిశీలించడానికి రాజంపేట ఎంపీ వెంకట్ మిథున్ రెడ్డి పుంగనూరుకు రావడంతో గో బ్యాక్ మిథున్ రెడ్డి అంటూ రైతులు, టీడీపీ నేతలు నిరసన తెలిపారు. మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికి చేరుకున్న ఎంపీ మిథున్ రెడ్డి కలిసి నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్న నేపథ్యంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య రాళ్ల దాడి మొదలైంది.రాళ్ల దాడిలో టీడీపీ నేతలకు, రైతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఇక రాళ్ల దాడి నేపథ్యంలో ఎంపి గన్ మ్యాన్ మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. కాగా ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటికెళ్లి కలిశారు. పోలీసుల రంగప్రవేశంతో దాడి సద్దుమణిగింది. ఈ దాడిలో సుమారు 10 వాహనాలు ధ్వంసమయ్యాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. నష్ట పరిహారం అడగడానికి వచ్చిన రైతులపై వైసీపీ నేతలే మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటిలో నుండి రాళ్లు, కర్రలతో విసిరారని ఆరోపిస్తున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

-ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ నగేష్

టీ మీడియా, జులై 18, వనపర్తి బ్యూరో : విద్య సంస్కారాన్ని నేర్పుతుంది. నైతికతను పెంచుతుంది. విద్య ద్వారా ఏది దైవమో, ఏది ధర్మమో, ఏది జడమో, ఏది చేతనమో, ఏది మట్టో, ఏది మాణిక్యమో బోధపడుతుంది. విద్యకు, వినయానికి అవినాభావ సంబంధముంది. ఎవరితో ఎలా ప్రవర్తించాలో విద్య నేర్పుతుంది. ఆ విద్య అందరికీ దక్కాలి విద్యార్థులు అందరూ మంచి ఉద్యోగాలు చేస్తూ ఉన్నత స్థానంలో ఉండాలని ఉద్దేశంతో వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి కాలేజ్ చైర్మన్ పద్మారాణి తన తల్లి అయిన మిరాసీపల్లి సాయమ్మ మూడవ వర్ధంతి పురస్కరించుకొని గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, విద్యార్థినిలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. అంతకు ముందు సాయమ్మ బుచ్చన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత ఏర్పాటు చేసిన స్టేజ్ దగ్గర జ్యోతి వెలిగించి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ బుచ్చన్న కుమారులు రాములు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, సతీష్ యాదవ్, విజయ్ కుమార్, కుమార్తెలు జానకమ్మ, కళాశాల చైర్మన్ పద్మ, లక్ష్మి, కోడళ్ళు సంయుక్త, భాగ్యమ్మ, రాణి,రాధ,సృజన వెంకటేష్,మన్యం, సత్వష్ట, స్రహంజ్, సాయి శ్రేష్ఠ, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కారణంగా విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి

-మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..

టీ మీడియా జూలై 18, మహానంది: అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని మహానంది మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు.ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు.పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు.ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు.అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

వినూత్న పద్ధతిలో సిఎం రేవంత్,మంత్రి తుమ్మలకు పాలాభిషేకం..

టీ మీడియా,జులై 18,దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముందే రైతు రుణమాఫీ చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అందులో భాగంగానే రైతుల రుణమాఫి మొదటి లిస్టు నేటి నుంచి నేరుగా రైతుల రుణ ఖాతాల్లో డబ్బులు జమవుతున్న సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రైతుల పక్షాన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ వినూత్నంగా సంబరాలు జరుపుకున్నారు. తమ వ్యవసాయ క్షేత్రంలోని నారుమడుల్లో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, రైతులందరూ కలిసి పొలంలో నాగలి గొర్రు కర్రకు కాంగ్రెస్ జెండాను కట్టి, ఎద్దులకు తిలకం దిద్ది పొలం దున్నారు. పచ్చని పంట పొలాల్లో రైతులంతా కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు హలాయి బలాయి చేసుకొని మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకొని సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నమ్ముకున్న వాళ్లే ప్రాణం తీశారు

-ఓ వ్యాపారి 12 పేజీల మరణ వాంగ్మూలం



టీ మీడియా,జులై 18,లక్షెట్టిపేట: అయిన వాళ్లు ఆదుకోలేదు. తిండి తిప్పలు మానేసి చేసిన వ్యాపారం పేరును తెచ్చిపెట్టినా, చెడు సహవాసాలు నిండా ముంచేశాయి. చివరికి మరణమే దిక్కంటూ 12 పేజీల సూసైడ్ నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడ్డాడు ఓ వ్యాపారి.ఈ ఘటన మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది.

ప్రతాప్ సింగ్ సూసైడ్ నోట్

సారాంశం లోకి వెళితే..

"గౌరవనీయులైన పుర ప్రముఖులకు.. జిల్లా కలెక్టర్, సీపీ గారికి నమస్కారాలు%ొ% బంధుమిత్రులకు నా విన్నపం. నా మరణానికి నా మిత్రులే కారణం. పేకాట పేరిట నన్ను నమ్మించి 10 శాతం వడ్డీకి డబ్బులిచ్చి నమ్మించి నిండా మోసం చేశారు. వారి కారణంగానే నేను చనిపోతున్నాను. అందులో ప్రధానమైన వ్యక్తి ఎడ్ల వ్యాపారి కలీమ్, చిత్తు బొత్తుల వడ్డీ వ్యాపారి పెట్టెం స్వామి, హ%ొ

రాబోయే మూడు రోజుల్లో

- భారీ నుండి...అతి భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

టీ మీడియా,జులై 18,విశాఖపట్నం: అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాబోయే మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 44.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం)కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :.....

ప్రస్తుత నివాసం :.....చదువు :.....

సెల్ నెంబర్ :.....